

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,3 డిసెంబర్ 2025

8 పేజీలు


## స్నేహపూర్వక పెట్టుబడులకు

# ఏపీ సరైన గమ్యస్థానం



**-2 రోజుల పాటు ముంబయిలో జరిగిన 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025లో పలువురు ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**-రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత,ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వివరణ**

**-ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యటన**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 1,2 తేదీల్లో ముంబయిలో జరిగిన ప్రతిష్టాత్మక 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ -2025 వేదికగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర,పర్యాటక రంగాలను కీలక సాధనాలుగా వినియోగించుకోవాలని రెండో రోజు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట తమదైన శైలిలో ఇన్వెస్టర్లకు దిశానిర్దేశం చేసి పెట్టుబడులను ఆహ్వానించారు. తీరప్రాంతాల నుండి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్నిరంగాలలోభారతదేశ పర్యాటక, సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో కొత్త మార్గాన్ని నిర్దేశించిన ఈసమ్మిట్‌లో ప్రపంచ పెట్టుబడి దారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగాఉన్నామని, పెట్టుబడి దారులకు స్నేహపూర్వక గమ్య స్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసాని చ్చారు. ఈ సందర్భంగా చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సా హకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్రవిజన్@ 2047ను పంచుకున్నారు. ఈప్రణాళికలో కీలకమైన సృజనాత్మక ఆర్థికవ్యవస్థ, డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు. ఏపీ టూరిజం కొత్త పాలసీ 2024-29ద్వారా ఇన్వెస్టర్లకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రత్యేకంగా అక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లతో భేటీఅయివివరించారు.

- తరువాయి 2లో..

## కాకినాడ కార్పొరేషన్

# ఆదాయం పెంపుపై దృష్టి

**- కలెక్టర్ షాన్మోహన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు త్వరలోనే కఠినమైన చర్యలు తీసుకోనున్నట్టు జిల్లా కలెక్టర్ & కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి షాన్మోహన్ సగిలి వెల్లడించారు. మంగళవారం శారదమ్మ గుడి సమీపంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణతో కలిసి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ వంటి విభాగాల ఆదాయంపై వివరణాత్మక వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే కాకినాడలో ఆదాయం తక్కువగా ఉండటం ఆందోళన కలిగించిందని అన్నారు. ప్రత్యేకంగా కుళాయిల పన్ను బకాయిలు భారీగా పెరిగిన నేపథ్యంలో వెంటనే వసూళ్లపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కాకినాడ నగరంలో అనాథరైజ్డ్‌గా ఉన్న కుళాయిలు అధికంగా ఉన్నాయని వాటిని ఈనెల 10వ తేదీలోగా రెగ్యులరైజ్ చేసుకుని పన్నులను చెల్లించాలని, వారికి ఈనెల 10వ తేదీవరకుకుళాయిలపన్ను చెల్లించేందుకు గడువు ఇవ్వగా,11వ తేదీ నుండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే త్రాగునీటి కుళాయిలను తొలగించడా నికీ వెనుకాడవద్దని స్పష్టం చేశారు. అదనంగా ట్రేడ్ లైసెన్స్ రుసుముల్లో స్వల్ప పెంపు ప్రతిపాదన అమలుకు దిశానిర్దేశం చేశారు. ఇక పార్కులు, ఉద్యానవనాల,ఎన్టీఆర్ బీచ్‌అభివృద్ధి కోసం పలు సంస్థలు సమర్పించిన ఆధునిక సదుపాయాల ప్రణాళికలు కూడా సమావేశంలో చర్చించబడ్డాయి. . పార్కుల్లో ఫుడ్ కోర్టులు,ఎగ్జిబిషన్ ప్రాంగణాలు, నెట్ క్రికెట్, గో-కార్ట్ ట్రాక్‌లు, ఎమ్యూజ్‌మెంట్ రైడ్లు వంటి సౌకర్యాలను ఏర్పాటు

- తరువాయి 2లో..

## నల్లజర్లలో డిసెంబర్ 3న

## “రైతన్న మీ కోసం” కార్యక్రమానికి

# పకడ్బందీ ఏర్పాట్లు

**-అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు-కలెక్టర్ కీర్తి చేకూరి**



**నల్లజర్ల,మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 3న నల్లజర్లలో నిర్వహించనున్న “రైతన్న మీకోసం”కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం నల్లజర్ల సభా ప్రాంగణంలో ఉదయం నుండి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవ కుమార్ తదితరులు క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు

- తరువాయి 2లో..



## ఏజెన్సీ సమస్యల పరిష్కారానికి

# చర్యలు తీసుకోండి

**– జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే శిరీష దేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే ఎస్టీ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్‌ను ఎమ్మెల్యే శిరీషదేవి మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధి,సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్,ఎమ్మెల్యే శిరీషదేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ చర్చించడం జరిగింది. పందిరి మామిడి నుండి చవిటి దిబ్బలు రోడ్డు, పీఎం కోట రోడ్డు, ఏ.ఎం.కోట రోడ్డు పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా ఎత్తిపోతల పథకం ద్వారా గిరిజన రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలుచేపట్టాలని, శతాబ్ద కాలాల నుండి కొండపోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు అటవీ హక్కులచట్టం ద్వారా పట్టాలు మంజూరు చేయాలనికోరారు. రంపచోడవరం డివిజన్ కేంద్రంలో మెయిన్‌రోడ్‌లో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, నూతనంగా అంగన్వాడీ కేంద్రాలకు

- తరువాయి 2లో..

## శంకరగుప్తం మేజర్

## డ్రెయిన్ అభివృద్ధి నివేదిక

# సమర్పించాలి

**- కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** శంకరగుప్తంమేజర్ డ్రెయిన్‌కు సంబంధించి 2006లో నిర్వహించిన ఆరుగురు సభ్యుల కమిటీ నివేదిక అనంతరం ఆ ప్రకారం జరిగిన అభివృద్ధి పనులను గూర్చి నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా మహేష్ కుమార్ డ్రైనేజీ విభాగఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డ్రైనేజీ జలవనరులశాఖ ఇంజనీర్లతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ చింతల మోరీ నుండి 23 కిలోమీటర్ల పొడవునా వైనతేయి నది వరకు ఆరుగురు సభ్యులకు కమిటీ అధ్యయన నివేదికలపై ఇంజనీర్లతో సమీక్షించారు. మేజర్ డ్రెయిన్ పూడిక తీతకు నోచుకోని కారణంగా సంభవిస్తున్న నష్టాలను అరికట్టేందుకు

- తరువాయి 2లో..

# గ్రామస్తుల ఉమ్మడి కృషితో పునర్ వైభవం సాధించిన కానూరు అగ్రహారం ఆలయం



– కళావేదిక, ప్రాకారం నిర్మాణంతో దేవాలయానికి కొత్త హంగులు

**పెరవలి, మేజర్ న్యూస్ :** భౌగోళికంగా ఆ గ్రామం పెరవలి మండలానికి ఒక చివర పావన వశిష్ట గోదావరి నది తీరంలో ఉంటుంది. ఆ గ్రామం ఒకప్పుడు వేద పండితులు నడయాడిన గ్రామం. గతంలో జమీందారులు అప్పటి పాలకులు వేద పండితులకు కుటుంబ పోషణ నిమిత్తం ఇచ్చిన భూములు గల ఆ గ్రామం క్రమేపి ఆయా కుటుంబాల వారు ఉన్నత చదువులు నిమిత్తం దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లడంతో క్రమేపి ఆ భూములను వారు అమ్ముకోవటం ఇతరులు ఆ భూములను కొనుక్కోవడంతో ఆ గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఆ గ్రామం పేరే కానూరు అగ్రహారం గ్రామం. వశిష్ట గోదావరి ఒడ్డుకు ఆనుకుని ఉన్న ఈ గ్రామానికి గోదావరికి మధ్యలో ఉండే ఏటిగట్టు ఆ గ్రామానికి వడ్డానంలా అందంగా ఉంటూ గోదావరి వరదల నుండి రక్షణగా ఉంటుంది. అటువంటి గ్రామంలో దేవతలు ప్రతిష్టించారు అనే నానుడితో శివాలయం,శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ఉంటాయి. అయితే ఎక్కువమంది చిన్నచిన్న రైతులు వ్యవసాయ కూలీలు ఉండే గ్రామంలో గ్రామస్తులు పెద్దగా పట్టించుకోకపోవడంతో ఆ ఆలయ భూములు ఆక్రమణకు గురి అయ్యి ప్రాకారాలు లేక పందుల సంచారంతో ప్రాభవం తగ్గాయి. అయితే ఇటీవల కాలంలో గ్రామంలోని కొందరు యువకులు నడుం బిగించి గ్రామస్తులందరినీ ఏకం చేసి కానూరుఅగ్రహారం గ్రామంలో ఉన్న ఆలయాలకు ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి చక్కటి కళా మండపం నిర్మించడం ఆక్రమణకు గురైన భూములను నయానోభయానో తిరిగి సేకరించి ప్రాకారాలు నిర్మించడంతో గ్రామంలోని దేవాలయాలు పునర్ వైభవానికి వచ్చాయి.ఇటీవలే గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాకారంలో నిర్మించిన నూతన కళావేదికను ప్రారంభించుకుని షష్టి ఉత్సవాలు నిర్వహణకు కమిటీ ఏర్పాటు చేసుకుని షష్టి ఉత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. షష్టి సందర్భంగా నవంబర్ 25 వ తేదీ మంగళవారం రాత్రి 7 గంటలకు హరిదాసు వీర్రాజు కుమారుడు హరిదాసు కాశీ విశ్వనాథం శ్రీమతి నాగలక్ష్మి దంపతులచే స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. నవంబర్ 26వ తేదీ బుధవారం షష్ఠిసందర్భంగా స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉదయం 5 గంటల నుండి 8 గంటలు వరకూ శ్రీ అభయాంజనేయ స్వామి వారి భజన సమాజం కానూరుఅగ్రహారం వారిచే భజన కార్యక్రమం, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాలు స్వీకరించారు. తదుపరి మధ్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆనంద భగవత్పాదుల భజన మండలి జగన్నాథపురం వారిచే మురళీకోలాటం,సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నూతన ళావేదికపై తణుకు వారిచే భరతనాట్యం కార్యక్రమాలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి కమిటి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కానూరు అగ్రహారం గ్రామంలో యువకులంతా ఇలా ఏకతాటిగా ఐకమత్యంగా కృషి చేసి ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడమే కాకుండా గ్రామాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేస్తున్న తీరు ఇతర గ్రామాల వారికి ఆదర్శంగా నిలుస్తుంది అనటంలో సందేహం లేదు.

# ఏజెన్సీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

మొదటిపేజి తరువాయి

పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే శిరీష దేవి తీసుకురావడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి రోడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఎత్తిపోతల పథకంద్వారా గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగాచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా శతాబ్ద కాలం నుండి కొండ పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకుఅర్హత బట్టి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కొత్తగా మంజూరైన అంగన్వాడీ భవనాలకు డేట్ ఫిక్స్ చేసి శాసనసభ్యురాలితో శంకుస్థాపన చేయాలని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. రంపచోడవరం కేంద్రంలో డ్రైనేజీ ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. చింతూరు డివిజన్లోని పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురైన గిరిజనులకు గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ల్యాండ్ టు ల్యాండ్ గిరిజనులకు ఏర్పాటు చేసే విధంగా సుమారు 4,000 ఎకరాలు భూమి కావలసి ఉందని, అందుకు భూమిని గుర్తించడం జరుగుతుందన్నారు. అదే విధంగా చింతూరు డివిజన్ నుండి సుమారు 40 వేల మంది ముంపు బాధితులు ఈ ప్రాంతానికి రావడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో టూరిజాన్ని అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలో జిల్లా కేంద్రం అయిన అనంతరం అధికారులకు, సిబ్బందికి నివాస గృహాలు ఏర్పాటుకు సంబంధించిన నివేదికలు తయారు చేసి సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావుకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రాంతంలో గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది.

# స్నేహపూర్వక పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం

మొదటిపేజి తరువాయి

రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత,ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి,గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధిచేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు. యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ రంగాలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి, ఏఐ, ఎక్స్ఆర్ టెక్నాలజీలు మరియు క్లౌడ్‌మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను సృజనాత్మక పరిశ్రమల కోసం "ఆంధ్ర వ్యాలీ"గా మారుస్తామని ప్రకటించారు.అదే విధంగాసినిమా షూటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసేలక్ష్యంతో కొత్త" సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ"ని త్వరలోతీసుకురానున్నా మని,ఈ క్రమంలో సినిమా రంగఅభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు. రెండో రోజు సమ్మిట్ లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏ కు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి. రాకేష్ లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. అదే విధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివృద్ధిపై చర్చించారు.అనంతరం త్వరలోనే విజయవాడ వచ్చి కలుస్తామని తెలుపగా మంత్రి దుర్గేష్ ఆయనను ఆహ్వానించారు. రెండు రోజుల సమ్మిట్ లో పలువురు ప్రతినిధులు ఏపీలో స్టూడియోల నిర్మాణం చేపట్టాలని ఆసక్తి చూపారని, ప్రత్యేకించి వైజాగ్ లో డిజిటల్ స్టూడియో ల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ సినిమా రంగ ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రోజుల ముంబయి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి బయలుదేరారు.

# కాకినాడ కార్పొరేషన్ ఆదాయం పెంపుపై దృష్టి

మొదటిపేజి తరువాయి

చేయడం ద్వారా ప్రజలకు వినోదం – కార్పొరేషన్‌కు ఆదాయం రెండూ పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి నెలలో సంక్రాంతి ఉత్సవాలు భాగంగా కాకినాడ అన్నాకరంలో బోట్ల పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకుల ప్రతిపాదనను ఆయన పరిశీలించారు. అలాగే ఎన్టీఆర్ బీచ్ లో ఇప్పటికే నిర్వహిస్తున్న గోకర్టింగ్ సంస్థ ప్రతినిధి ఆనంద్ కూడా ఈ సమావేశంలో పాల్గొని నగరంలో పార్కుల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ టెండర్ విధానం ద్వారా పార్కుల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు వచ్చే వారికే పార్కులు నిర్వహణ బాధ్యతలను అప్పగించడం జరుగుతుందని,ప్రజలకు పార్కుల్లో యధావిధిగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే దిశగా ఈ పార్కులను నిర్వహణ బాధ్యతను బయట వ్యక్తులకు అప్పగించడం జరుగుతుంది తప్ప పార్కులను ప్రైవేటుకరణం చేయడం లేదని కలెక్టర్ శాన్మోహన్ సగిలి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, ఎస్ఈ పి.వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డిసిపి కృష్ణారావు, అకౌంటెంట్ రామశాస్త్రి, టిపిఆర్ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నల్లజర్లలో డిసెంబర్ 3న "రైతన్న మీ కోసం" కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

మొదటిపేజి తరువాయి

జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు చేపట్టిందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన సూచనలు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు."రైతన్న మీకోసం" సమావేశంఅనంతరం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించను న్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరి మాట్లాడుతూ, "రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి "రైతన్న మీ కోసం" కార్యక్రమం విజయవంతం కావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని వెల్లడించారు. పెద్ద ఎత్తున రైతులు పాల్గొనే నేపథ్యం లో అందుకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామన్నారు" అని తెలిపారు. సీఎం పర్యటన దృష్ట్యా ప్రోటోకాల్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, హెలిప్యాడ్, స్టాల్స్, రైతుల ముఖాముఖి కార్యక్రమం వంటి అన్ని అంశాలపై సమగ్ర ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రముఖులతో పరిచయ కార్యక్రమం, వివిధ ప్రభుత్వ శాఖలు మరియు కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన, ప్రజా వేదిక ద్వారా రైతులతో ముఖాముఖి, తదితర కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ , ఏలూరు రేంజ్ ఐజీజి వికే అశోక్ కుమార్,జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఇతర అనుబంధ శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్ ట్రయిల్ రన్ నిర్వహించారు.

# శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ అభివృద్ధి నివేదిక సమర్పించాలి

మొదటిపేజి తరువాయి

తీసుకోవాల్సిన చర్యలపైచర్చించారు.డ్రైయిన్‌కు పిన్‌పాయింటెడ్‌గా జరిగిన అధ్యయనం ప్రక్రియపై ఇంజనీర్ల ద్వారా ఆరా తీశారు. డ్రైనేజీ దిగువ భాగం నుండి సముద్రపు ఆటుపోట్ల వల్ల ఏ మేరకు సముద్రపు నీరు కలుషితం కాబడి వరి పంటలు ముంపు, కొబ్బరి తోటలు చనిపోవడానికి గల కారణాలను అన్వేషించేందుకు లిడార్ సర్వే బృందంతో మరొక దపా సమావేశం ఈనెల 11వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తదనుగుణంగా టైడల్ బ్యాంక్ పర్యావరణ కాలుష్యం డ్రెడ్జింగ్ తదితర అంశాలపై మరింత స్పష్టత రానున్నదన్నారు.

నరేగా అనుసంధానంతో అటవీ శాఖ టైడల్ బ్యాంక్‌పై మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కుండలేశ్వరం నుండి బీచ్ వెంబడి ఓడరేవరకు టైడల్ బ్యాంకు రోడ్డు నిర్మాణానికి సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయాలని సూచించారు. త్వరలోశంకర్‌గుప్తం మేజర్ డ్రెయిన్ అభివృద్ధి అంశాల పట్ల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం.వి.వి.కిషోర్, జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ గోపీనాథ్, ఈఈ వెంకటేశ్వరరావు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# సీఎం సభకు వేలాదిగా తరలి రావాలి

**గోపాలపురం,మేజర్‌న్యూస్ :** జరగబోయే రైతన్న మీకోసం కార్యక్రమానికి కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని టిడిపి మండల అధ్యక్షుడు కొర్లపాటి శ్రీరామచంద్రరావు పిలుపునిచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సభ్యుల గోపాలపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు భూ రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంసిద్ధత సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీరామచంద్రరావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బూత్, యూనిట్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు గ్రామకమిటీ అధ్యక్ష కార్యదర్శులతోపాటు ఆయా అనుబంధ సంఘాల ప్రతినిధులు అందరూ సమన్వయం చేసుకొని కార్యకర్తలను రైతులను ఉదయం 8 గంటలకు ఏఎంసికి తీసుకురావాలన్నారు. అక్కడి నుండి బయలుదేరి భారీ ర్యాలీగా నల్లజర్ల సభా ప్రాంగణానికి చేరుకుంటామన్నారు. కూటమి నాయకులు గ్రామ గ్రామాన రైతులను, కార్యకర్తలను చైతన్యపరిచి సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. బుధవారం స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో నల్లజర్లలో జరిగే రైతన్న మీకోసం కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోపాటు ప్రముఖులు హాజరవుతారన్నారు.

ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు హెూతా రాజబాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు, రాజమండ్రి



పార్లమెంట్ రైతు కార్యదర్శి జేష్ట శ్రీనివాసరావు, గోపాలపురం, చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్, గద్దె హరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వసుమతి రాఘవ చౌదరి, జేష్ట శ్రీధర్, ఏఎంసీ డైరెక్టర్ కూనపోము ప్రసాద్ బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమట శ్రీనివాస్, నియోజకవర్గ మైనార్టీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు సైక్ మాబూ, తామ పెద దుర్గారావు, టిడిపి సీనియర్ నాయకులు నందమూరి సత్యనారాయణ, ఇల్లూరి రాంబాబు, ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## విజ్ఞాపనలపై పరిష్కార దిశగా చేపట్టిన

# చర్యల సమగ్ర నివేదికలను సమర్పించాలి

### – జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** గత నెల 26వ తేదీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్ రాజోలు నియోజకవర్గం పర్యటన సందర్భంగా పలువురు నుండి అందిన విజ్ఞాపనలపై పరిష్కార దిశగా చేపట్టిన చర్యల సమగ్ర నివేదికలను ఈ నెల 8వ తేదీ నాటికి సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి అధికారులను ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఉపముఖ్యమంత్రి హామీలపై తీసుకుంటున్న చర్యలపై శాఖలు సమస్యలవారీగా ఆమె సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా హామీలన్నింటినీ పరిష్కరించే దిశగా అధికారులు ఉన్నత స్థాయి అధికారులతో సంప్రదించి కృషి చేయాలని సూచించారు. సుమారు 46 విజ్ఞాపనలు అందాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.మాధవి, ఎల్‌డిఎం కేశవ వర్మ,



ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఏ.వీ.ఎస్.రాజన్, పంచాయ తీరాజ్ ఎస్సీ పులి రామకృష్ణారెడ్డి, డిపిఓ శాంతలక్ష్మి, ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ బి.రాజేశ్వరి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

### – వైసిపి నేత కుంచే రమణారావు




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, విద్య ద్వారానే ఆర్థికఅసమానతలు తొలగుతాయని, విద్యకు పేదరికం అడ్డుకారాదని, ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పెద్దూరులో పేద కుటుంబానికి చెందిన కొడమంచిలి వెంకటేశ్వరరావు కుమార్తె కృపావతి బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. నాలుగు సంవత్సరాల బిటెక్ కోర్సు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న రమణారావు కృపావతి చదువు కొనసాగించేందుకు ముందుకు వచ్చారు.ఈ నేపథ్యంలో మంగళవారం కృపావతి చదువు కొనసాగించేందుకు రమణారావు రూ.25 వేలు చెక్కును కృపావతికి అందజేసి భరోసా ఇచ్చారు.ఆర్థిక సాయం అందజేసి చదువును ప్రోత్సహిస్తున్న రమణారావుకు ఈ సందర్భంగా కృపావతి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పినిపే జయరాజ్, నేరేడుమిల్లి శ్రీను, నక్కా సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీప్రసాద్, వినోద్, జోసెఫ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయ అభివృద్ధి పనులకు విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి పనులకు మంగళవారం నిడదవోలు మండలం, పురుషోత్తపల్లికి చెందిన సిరాపురపు కాశీ విశ్వనాథ్, శేషగిరి శ్రావణ్ కుమార్, వారి కుటుంబ సభ్యులు రూ.1,61,123లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఏఈ



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ ఇంజనీర్ గంది సందీప్ అన్నారు. గోపాల పురం పట్టణంలో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ భావన నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా భవనానికి సంబంధించిన చుట్టూ ప్రహరీ గోడ, ముఖ ద్వారా గేటుకు నిర్మాణంలో తీసుకోవలసిన విషయాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనపర్తి, రాజానగరం, రంపచోడవరంలో నిర్మించిన అన్న క్యాంటీన్ భవన నిర్మాణ ప్రక్రియ పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా కొలమూరు, గోపాలపురంలలో 60% పైగా భవన నిర్మాణం జరిగిందన్నారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు లోబడి భవన నిర్మాణం జరగాలన్నారు. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దనీ త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కర్రీ అజయ్, టీడీపీ నాయకులు జ్యేష్ట, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

**శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము,**

వాడపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆర్.సి.నెం. బి25/2025, తేదీ : 01.12.2025

ఇ-టెండరు ప్రకటన

తేది : 01.01.2026 నుండి 31.12.2026 వరకు దేవస్థానమునకు అవసరమగు ఆవు నెయ్యి సరఫరా చేయుటకుగాను ఆంధ్రప్రదేశ్ నందు గల కో-ఆపరేటివ్ సొసైటీలు/పాల ఉత్పత్తిదారుల సంఘాలు/రైతు ఉత్పత్తిదారుల సంఘాలు / రైతు పరస్పర సహాయ సహకార పాడి పరిశ్రమల వారి నుండి ఇ-టెండర్స్ కోరబడుచున్నవి. వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in/login.html గాని లేక ఫోన్ నెం.94910 00157 ను సంప్రదించవచ్చును.

ఇట్లు,

సం./ నల్లం సూర్య చక్రధరరావు,

డిప్యూటీ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి,

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం, వాడపల్లి

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే సంప్రదించండి. సెల్ : 9032209779

# సిద్ధార్థ కాలనీ కమిటీ అధ్యక్షులుగా తోట ఏకగ్రీవ ఎన్నిక





కాకినాడ,మేజర్‌న్యూస్ : సిద్ధార్థ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలు అందరుసహకారంతో మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. సంఘ గౌరవఅధ్యక్షులుగా వై.డి.రామారావు కొనసాగుతారు. అధ్యక్షులుగా ఎలైట్ నేచురల్ ఆయిల్స్ అండ్ ఫ్యూయల్స్ కంపెనీ అధినేత తోటసుబ్రహ్మణ్యం,కార్యదర్శిగాటి.శ్రీనివాసరాజా,కోశాధికారిగా బి.త్రిమూర్తులు,ఉపాధ్యక్షులుగాటీ.రంగారావు,వై.జి.కే.మూర్తి, బి.ఎల్.జి.ప్రసాద్, ఎస్.గోపాల్, సంయుక్త కార్యదర్శులుగా సత్తి రవిరెడ్డి, జి.వెంకటేష్, ప్రత్యేక ఆహ్వానితులుగా బసవ ప్రభాకర్ రావు, కార్యవర్గ సభ్యులుగా ఎమ్మెస్ రంగారావు, ఆలపాటి శ్రీనివాస్, ఏ.రమణమూర్తి, వెంకటరావు ఎన్నికైనవారిలో వున్నారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు మేక సుబ్బారావు, కొండలరావు, త్రిమూర్తిరావు, మదన్ గోపాల్, పరమహంస మరియు సిద్ధార్థ నగర్ సంక్షేమసంఘంకాలనీసభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ జాతీయ కమిటీ సభ్యునిగా మరియు రాష్ట్ర కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వై.డి.రామారావు పనుల ఒత్తిడితో ఉన్నందున కమిటీ అధ్యక్ష బాధ్యతల నుండి విరమించుకుంటున్నారని అయితే గౌరవ అధ్యక్షులుగా వారిని ఏకగ్రీవంగా సభ్యులందరి అనుమతితో నియమించుకున్నామని చెప్పారు. కాకినాడ నగరంలోనే ఆదర్శవంతమైన కమిటీగాప్రత్యేక గుర్తింపు పొందిందని తోటసుబ్రహ్మణ్యం గుర్తుచేశారు.కాలనీ అభివృద్ధికి వై.డి.రామారావు సూచనలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కాలనీలో ఉన్న పార్కులను మరింత సుందరీకరణ, ప్రజలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పనే తమప్రధాన లక్ష్యమని, ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల పాడైన రహదారులను మరమ్మత్తులు చేసి ప్రజలకు రహదారుల సమస్య పరిష్కారానికి కృషి చేయదల్చామన్నారు. స్ట్రీట్ లైట్స్ మరియు మంచినీటి సరఫరాపై కూడా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.సంయుక్త కార్యదర్శి సత్తి రవిరెడ్డి మాట్లాడుతూ తోట సుబ్రహ్మణ్యం సామాజిక సేవాకార్యక్రమాలకుఅధిక ప్రాధమిస్తారని అన్నారు.రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సభ్యునిగా సేవలు అందిస్తున్నారని రోటరీ వృద్ధాశ్రమానికి 50 వేలు విరాళాన్ని కూడా అందించారని చెప్పారు. విద్య పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ సుమారు 15 లక్షల వ్యయంతో నన్నయ విశ్వవిద్యాలయంలో ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి తోట సుబ్రహ్మణ్యం విరాళం ప్రకటించారని సత్తి రవి రెడ్డి గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో రక్షిత మంచినీటి పథకం పేరిట వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్యంగా గ్రామీణ ప్రజలు ఉండాలన్నదే తోటసుబ్రహ్మణ్యంఆశయమని సత్తిరవి రెడ్డి ప్రస్తావించారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**– జిల్లా మాల జేఏసీ నాయకులు పిలుపు**



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీన అమలాపురం కేంద్రంగా చేపట్టిన మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని డిబిలో పిలుపునిచ్చారు. సోమవారం రావులపాలెం ఆదిలక్ష్మి నగర్‌లోని శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఆత్రేయపురం రావులపాలెం మండలాల మాల జేఏసీ నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఆత్మీయ సమ్మేళన విషయంపై చర్చించారు.ఈ సందర్భంగా డీబీ లోక్ మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షలమంది వరకు హాజరవుతారని అందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఈ విషయంలో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయక మాలల ఉనికి మాలల సత్తా ఏంటో తెలియజేయాలని ప్రతి ఒక్కరు కూడా కంకణం కట్టుకుని తమ బాధ్యతగా ప్రతి ఒక్కరిని తీసుకువచ్చే విధంగా ఉండాలని వారు కోరారు. అనంతరం బయలుదేరి వెతుకోట జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద మాలల ఆత్మీయ సమ్మేళనం ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇసుక పట్ల రవిబాబు, వైవీ తదితరులు పాల్గొన్నారు.

# 'పిఎంఆర్‌సి' మరమ్మత్తులకు చర్యలు





**– జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** వివిధ రకాల సమావేశాలు ఏర్పాటు చేయుటకు రంపచోడవరంలోని 'ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెంటర్' (పిఎంఆర్‌సి) మరమ్మత్తులకు సంబంధించి నివేదికలు తయారు చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం పిఎంఆర్‌సి భవనాలను, యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పరిశీలించారు. పిఎంఆర్‌సి లో సమావేశం హాలులో ఉన్న జీడి పిక్కల ప్రాసెసింగ్ పరికరాలు వేరే చోట భద్రపరచాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఈసమావేశం హాల్లో వివిధ రకాల శిక్షణలు, సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పిఎంఆర్‌సిలో కనీసం 50 మంది ఉండే విధంగా కొన్ని రూములు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పిఎంఆర్‌సి ప్రాంగణంలో ఎన్ని కార్యాలయాలు ఉన్నది ఆయన ఆరా తీశారు. పిఎంఆర్‌సి ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. పిఎంఆర్‌సిలో ఎన్ని రూములు ఉన్నది, ఒక్కొక్క రూమును జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది.జిల్లా కలెక్టర్ వెంట గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, వెలుగు ఏపి డి.డేగలయ్య, ఏపిఎం అప్పారావు, డిఈ లు నాగరాజు, గౌతమి, డిప్యూటీ తహసిల్దార్ జిలానీ, ఆర్ఐ సిహెచ్ నిర్మల, వీఆర్వోలు ఏ.రాజు, శివకుమార్, వైటిసి మేనేజర్ సుధీష్, మండల సర్వేయర్ ఎం.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## డా. ట్రస్ట్ రామకృష్ణకు ప్రేసిడెన్షియల్ సైటేషన్ అవార్డు ప్రదానం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్‌కు మీ ఆదర్శప్రాయమైన అంకితభావం, అచంచలమైన నిబద్ధత మరియు అత్యుత్తమ కృషికి గాను మీకు 2025–26 ప్రెసిడెన్షియల్ సైటేషన్ అవార్డుకు డా.ట్రస్ట్ రామకృష్ణ ఎంపికయ్యారు.ఈఅవార్డుకు డా.రామకృష్ణను ఎంపిక చేయడం జరిగిందని జాతీయ అధ్యక్షులు డా.శ్రీనివాస్ సామవేదం ప్రకటించారని రోటరీ గోల్డెన్ జూబ్లీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి మాచారెడ్డి తెలిపారు.ఇంత అత్యున్నత అవార్డును పొందుతున్న మా క్లబ్ పూర్వ అధ్యక్షులు ట్రస్ట్ రామకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ఇప్పటికే రోటరీడిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్ శిక్షణల ద్వారా బాలబాలికలను యువతను ఉపాధ్యాయులను ఆరోగ్య వారధులుగా తయారు చేస్తున్నారని తెలిపారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 27న చెన్నైలో జరిగే జాతీయ సదస్సులో ఈ సర్టిఫికెటును ట్రస్టు రామకృష్ణకు అందజేయనున్నారని మాచారెడ్డి తెలిపారు. డాక్టర్ రామకృష్ణకు ప్రశంసా పురస్కారం అందుకోవడం పట్ల తమ క్లబ్ సభ్యులందరికీ ఆనందించదగ్గ విషయంగా ఆయన ప్రస్తావించారు. డాక్టర్ రామకృష్ణను రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, సత్తి రవిరెడ్డి, తోట సుబ్రహ్మణ్యం, జీకే శ్రీనివాస్, మాజేటి పవన్, టేకుమూడి సూర్యనారాయణతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై

**– తెలుగుదేశంలో గ్రీన్ సిగ్నల్**



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు..రాజీనామా చేసారు. తన రాజీనామాను ఆమోదించాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు లేఖ పంపారు. తెలుగుదేశం పార్టీలో చేరాలన్న ఆలోచనతో గత మూడు నెలలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దూరంగా ఉంటున్నారు. అయితే క్రింద స్థాయి నాయకులు నుంచి కొంత వ్యతిరేకత ఏర్పడడంతో దేశం పార్టీలో చేరిక ఆలస్యమైంది. పూర్తిస్థాయిలో గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– డా. అడ్డాల**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సత్య దంత వైద్యశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా దంత వైద్యులచే ప్రజలకు వస్త్ర సంచులు పంపిణీ చేశారు. డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ "1984 భోపాల్ గ్యాస్ విపత్తు బాధితుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం డిసెంబర్ 2వ తేదీన జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం జరుపుకుంటారని, ఇది మానవ నిర్మిత విపత్తులలో అత్యంత ఘోరమైనది అని తెలిపారు. భారతదేశంలో పెరుగుతున్న కాలుష్య స్థాయిలు, వాతావరణ ముప్పులు, ఆరోగ్య ప్రమాదాలు, తరచుగా జరిగే పర్యావరణ సంఘటనలపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ ప్రాముఖ్యతను చెప్తూ ప్రతి ఏటా జరుపుతున్నారని, జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం ఒక్కో సంవత్సరం ఒక్కో థీమ్తో వస్తుందని, ఈ ఏడాది "ఆకుపచ్చ భవిష్యత్తు కోసం స్థిరమైన జీవనం" అని, సింగిల్–యూజ్ ప్లాస్టిక్‌లను తగ్గించడం, వ్యర్థాలను తగ్గించడం, ఆకుపచ్చ రవాణాను ప్రోత్సహించడం, పర్యావరణ స్పృహ గల బ్రాండ్‌లకు మద్దతు ఇవ్వడాన్ని ఇది హైలెట్ చేస్తుందని కాలుష్యానికి వ్యతిరేకంగా భారతదేశ పోరాటం ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, ప్రతిరోజు చేసే ఎంపికల ద్వారానే పరిశుభ్రమైన భవిష్యత్తు అందుతుందని అన్నారు.

# కొండమొదలు కొత్త పంచాయతీ ఏర్పాటుపై గ్రామసభ





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ పరిధిలో ముంపుకు గురైన కొండమొదలు నూతన పంచాయితీ ఏర్పాటుపై అధికారులు గ్రామ సభ నిర్వహించారు. దేవీపట్నం మండలం కొండమొదలు పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలను తరలించిన పెద్ద భీంపల్లి 3 ఆర్ అండ్ ఆర్ కాలనీలో కొత్త పంచాయతీ ఏర్పాటు గురించి గ్రామసభ నిర్వహించడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చారిత్రాత్మకమైన నిర్ణయంతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం కొత్త జిల్లా ఏర్పాటు చేయడంపై గ్రామ సభలో చర్చించడం జరిగింది. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు వెళ్లాలంటే వందల కిలోమీటర్లు దూరం ఒక రోజుసమయంపట్టేది, కానీ ఇప్పుడు రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయడం నిర్ణయం వల్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. కాగా ఈ నేపథ్యంలో ఇప్పుడు దేవీపట్నం మండలంలో కొత్తగా పోలవరం ప్రాజెక్ట్ ముంపులో ఉన్న గ్రామాలకు సంబంధించి నూతన పంచాయతీ ఏర్పాటు గురించి చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం దేవిపట్నం మండలం కొండమొదలు పంచాయతీ మూడు భాగాలుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గంగవరం మండలం నేలదోనెలపాడు 1భాగం, గోకవరం మండలం కృష్ణుడు పాలెంవద్ద 1భాగం, దేవీపట్నం మండలం పెద్ద భీంపల్లి 3లో 1భాగం పంచాయతీ పరిధిలో గ్రామస్తులు ఉన్నారు.

ప్రస్తుతం భీంపల్లి 3 ఆర్ అండ్ ఆర్ కాలనీ లో కొండమొదలు, తాళ్లూరు, తెలిపేరు, మెట్టగూడెం, తాడివాడ గ్రామాలు వారు ఉన్నారు. సుమారు జనాభా 640 మంది ప్రజలు ఉండగా, ఇంకా పంచాయతీలో నమోదు కానివారు కొంతమంది ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా కొత్త పంచాయతీ ఏర్పాటుకు పెద్ద భీంపల్లి 3లో కొండమొదలు, తాళ్లూరు, తెలిపేరు, మెట్టగూడెం, తాడివాడ 640జనాభాతో పాటు ఇందుకూరు 2 కచ్చులూరు, కె. గొందూరు జనాభా 415 మందితో కలిపి మొత్తం 1,015మంది జనాభాతో ఒక కొత్త పంచాయతీ చేయమని గ్రామ సభలో తీర్మానం చేసారు. గ్రామసభ తీర్మానం దృష్టిలో ఉంచుకొని తమ 7గ్రామాలకు ప్రత్యేక పంచాయతీ ఒకటి చేయాలని ప్రజలంతా గ్రామసభలో వారి అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు నడిపూడి భాను శంకర్ రెడ్డి, కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ, వంజం జోగారావు, పీసా కార్యదర్శి బడిగుంట రాజారెడ్డి, కొండమొదలు సెక్రటరీ, విఆర్ఓ, సచివాలయం సిబ్బంది, 5గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు, కూటమి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

**– అలయన్స్ క్లబ్ శరవణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీప రైతు బజార్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతు బజార్‌లోని వినియోగదారులు, విక్రేతలకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానికర ప్రభావాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా క్లాత్ బ్యాగ్‌లు వినియోగించాలని సూచిస్తూ వాటిని పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై. కొవ్వూరి ముని రెడ్డి మాట్లాడుతూ కాలుష్య సమస్యను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెరగాలని సూచించారు. క్లబ్ ఎక్స్టెన్షన్ ఛైర్మన్ అలై. దిలీప్ కుమార్ సధానని మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. అలై. యాళ్ళ పద్మ మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం ప్రజలు చిన్న చిన్న మార్పులను అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ పి.కృష్ణ మాట్లాడుతూ, “రైతు బజార్‌లో ఎవరైనా విక్రేతలు ప్లాస్టిక్ కవర్లు ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. మార్కెట్ మొత్తాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ యదవిల్లి మురళీధర్, అసిస్టెంట్ డి. నారాయణ మరియు క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చంద్రబాబు నిర్వహిస్తోంది ప్రభుత్వమా? ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనా?

**– విజనరీ చంద్రబాబు పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరోగమనం..**
**– తీవ్ర రెవెన్యూ లోటులో రాష్ట్రం..**
**– రైతులు, విద్యార్థులు సంక్షేమానికి కోత.. అటకెక్కిన పేదల వైద్యం..**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విజనరీ చంద్రబాబు పరిపాలిస్తుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నా లేక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనా అన్న అనుమానం కలుగుతోందని ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి అనుమానం వ్యక్తం చేశారు.. ఏడాదిన్నార పాలనలో భారీగా పెరుగుతోన్న రెవెన్యూ లోటుపై ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి గతి తప్పిందని, దాన్ని గాడిలో పెట్టాలంటే సంపద సృష్టించాలని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు చేస్తున్నది ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు భారీగా పెరిగిందని కాగ్ నివేదికలో వెల్లడించిన విషయం వెల్లడించారు.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.33,185 కోట్లు ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తే అది అక్టోబర్ నాటికే రూ.47 వేల కోట్లు దాటిందని పేర్కొన్నారు.. జగన్‌మోహన్ రెడ్డి తన అయిదేళ్ల పరిపాలనలో రూ.3.31 లక్షల కోట్లు అప్పులు చేస్తే, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం 18 నెలలకే రూ.2.5 లక్షల కోట్లు అప్పు చేసారని తెలిపారు. రానున్న మూడున్నర ఏళ్లలో ఇంకెంత అప్పు చేస్తారో అని ప్రశ్నించారు. ఇలా అప్పులు చేసుకుంటూపోతే చంద్రబాబు సంపద సృష్టి మాట నీట బుడగలేనా అని మండిపడ్డారు. చంద్రబాబు పరిపాలనలో జిఎస్టీ వసూళ్లు, కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పన్నుల వసూళ్లు తగ్గాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కల్లబొల్లి మాటలు చెప్పి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను దివాళా తీయించేలా చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరుపై నాగమణి మండిపడ్డారు.

# కూటమి ఎంపీల పనితీరులో ఉదయ్ శ్రీనివాస్‌కు రెండో స్థానం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ఎంపీల పని తీరు పై పూణేకు చెందిన సెంటర్ ఫర్ పబ్లిక్ ఒపీనియన్ అండ్ సెఫాలాజికల్ (సిపివో పిఎస్) సంస్థ నిర్వహించిన సర్వేలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉద య్ శ్రీనివాస్‌కు రెండో స్థానందక్కింది. నియోజక`వర్గం లో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉండడం,అభివృద్ధి పనులు తదితరఅంశాలపై రాష్ట్రం లో కూటమిఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజవర్గాల్లో సంస్థ సర్వేనిర్వహించగా 10కి 8.6 పాయింట్లతో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ రెండో స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను ఘనంగా అభినందించారు.

## పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో మంగళవారం ఉదయం నమోదైన వర్షపాతాల వివరాలు.

కోటనందూరు మండలం 1.0 మి.మీ., తుని 0.0 మి.మీ., రౌతులపూడి 0.0 మి.మీ., శంఖవరం 0.0 మి.మీ., ఏలేశ్వరం 0.4 మి.మీ., జగ్గంపేట 7.0 మి.మీ., కిర్లంపూడి 0.0 మి.మీ., ప్రత్తిపాడు 5.4 మి.మీ., తొండంగి 3.2 మి.మీ., పెద్దాపురం 9.0 మి.మీ., గండేపల్లి 0.2 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## ధాన్యం ఆరబెట్టిన కళ్ళాలను పరిశీలించిన

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఛైర్మన్ తోట సుధీర్**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం,కాండ్రకోట గ్రామంలో ఆర్.ఎస్.కె. పరిధిలో ధాన్యం ఆరబెట్టిన కళ్ళాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఛైర్మన్ తోట సుధీర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు రైతులందరూ రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించాలని, రైతు సేవాకేంద్రాల ద్వారా కొనుగోలుకు సంబంధించి అన్ని సదుపాయాలు గోనె సంచులు అందుబాటులో ఉంచామని,రైతులు ప్రస్తుతం దిత్వా తుఫాన్ కారణంగా, వాతావరణంలో మార్పుల దృష్ట్యా ధాన్యం జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని, కళ్ళాలలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లుకు తరలించాలని ధాన్యం కొనుగోలు సిబ్బందికి సూచించారు. అనంతరం రైతులను ధాన్యం అమ్మకంలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.

అదేవిధంగా వచ్చే రబీ సీజన్‌కు ప్రతీ గ్రామంలో ధాన్యం ఆరబెట్టుకోవడానికి డ్రయర్లు ఏర్పాటు చేస్తామని,అలాగే రబీ సీజన్‌కు యూరియా కొరత లేకుండా చూస్తామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతు నాయకులు, విస్తరణ అధికారి డి.నాగ స్రవంతి, విఏఏలు గణేశ్వరరావు, ప్రవల్లిక, అఖిల్, అమృతవర్షిణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్సకు కొత్త దిశ

**– ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నపై కేంద్రం కీలక సమాధానం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను విస్తరించేందుకు అవసరమైన కేంద్ర సహకారం పై దృష్టి సారిస్తూ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మంగళవారం సభలో ప్రశ్న లేవనెత్తారు. ఆయన ప్రశ్నకు స్పందించిన కేంద్ర ఆయుష్ శాఖ రాష్ట్ర మంత్రి (స్వతంత్ర హోదా) ప్రతాప్ రావ్ జాధవ్, దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న సమగ్ర క్యాన్సర్ కేర్ కార్యక్రమాలు మరియు ఆంధ్రప్రదేశ్‌కు వాటి ద్వారా లభిస్తున్న ప్రయోజనాలను వివరించారు. ఆధునిక వైద్యం మరియు ఆయుష్ చికిత్సలను కలిపి రోగులకు సమగ్ర సహాయం అందించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం బలంగా ప్రోత్సహిస్తున్నదని. ఇందుకోసం కొట్టక్కల్ ఆర్య వైద్యశాల, ముంబై టాటా మెమోరియల్‌లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయబడగా, ఎఐఐఎ–ఎఐఐఎంఎస్ ఝుజ్జర్ మరియు గోవా మెడికల్ కాలేజ్‌లలో సంయుక్త పరిశోధన యూనిట్లు పనిచేస్తున్నాయని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో ఆరోగ్యరంగంలో సమగ్ర వైద్య విధానాలపై రాష్ట్రం తీసుకుంటున్న చర్యలకు అనుకూలంగా, కేంద్రం ఇచ్చిన సమాధానం రాష్ట్రానికి మరింత బలాన్నిచ్చేలా ఉంది. కృష్ణా జిల్లాలో సిసిఆర్‌హెచ్ మరియు డిజిహెచ్‌ఎస్ సంయుక్తంగా 2017–2020 మధ్య అమలు చేసిన పైలట్ ప్రాజెక్ట్‌లో హోమియోపతి, యోగా పద్ధతులను ఎన్‌పిసిడిసిఎస్ ప్రభుత్వ కార్యక్రమంతో కలిపి క్యాన్సర్ రోగులకు సాయం అందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సమగ్ర చికిత్సకు మంచి పునాది వేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తిరుపతిలో కొనసాగుతున్న సిద్ధ వైద్య పరిశోధన విభాగం – ఎస్‌విఐఎంఎస్ సంయుక్త కార్యక్రమం ద్వారా క్యాన్సర్ రోగులకు అందుతున్న సమగ్ర వైద్య సహాయాన్ని కూడా కేంద్రం ప్రశంసించింది.

ఎంపీ సానా సతీష్ బాబు ఈ సమాధానంపై స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని జిల్లాలకు సమగ్ర క్యాన్సర్ చికిత్స సౌకర్యాలను విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. "సమగ్ర వైద్యం రోగుల ఆరోగ్యానికి మాత్రమే కాదు, కుటుంబాలకు ధైర్యాన్ని ఇస్తుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సమన్వయం కొనసాగిస్తాను" అని వెల్లడించారు.పార్లమెంట్‌లో చర్చ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలను వేగంగా విస్తరించే మార్గాన్ని సృష్టిస్తోందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# కాకినాడ నగరంలో సేవల మెరుగుదలకు కఠిన ఆదేశాలు

**– ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది కఠినంగా పనిచేయాలంటూ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బంది మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన వివిధ అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.నగరంలో ఉన్న అనధికారిక నీటి కనెక్షన్లను ఈ నెల 10వ తేదీ లోపు తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేసుకోవాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. గడువు తీరిన తర్వాత కూడా రెగ్యులరైజేషన్ చేయని కనెక్షన్లకు నీటి సరఫరా నిలిపివేయాలన్నారు. ఈ చర్యల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అలాగే ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ కలెక్షన్‌ను వేగవంతం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పన్నులు వసూలు చేయాలని, అదేవిధంగా పట్టణంలో ఉన్న ఖాళీ భూములను గుర్తించి సంబంధిత పన్నులు తప్పనిసరిగా వసూలు చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రజల నుండి వచ్చే పిజిఆర్‌ఎస్ ఫిర్యాదులను సీరియస్‌గా పరిగణించి, సమస్యల పరిష్కారాన్ని స్వయంగా ప్రత్యక్షంగా తనిఖీ చేసి నివేదికలను ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ప్రతి వార్డులో సచివాలయ సిబ్బంది స్వచ్ఛత మరియు పచ్చదనం కార్యక్రమాలను చురుకుగా అమలు చేయాలని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. నగర పరిశుభ్రతలో ఎవరు నిర్లక్ష్యం చూపిన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పురమిత్ర యాప్ మరియు సేవలను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును సమయానుకూలంగా పరిష్కరించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. సేవల నాణ్యత పెంపు, పన్నుల వసూళ్ల బలోపేతం మరియు ప్రజా సౌకర్యాల మెరుగుదలే తమ లక్ష్యమని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సమావేశంలో స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పలువురు విభాగాధిపతులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై పాఠశాల విద్యార్థులకు శిక్షణ





**శంఖవరం, మేజర్ న్యూస్ :** పీఎం శ్రీ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం 2025 కింద శంఖవరం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కూడా మంగళవారం శిక్షణను ఇచ్చారు. తుని ప్రాంతం వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో సామర్లకోట వ్యవసాయశాఖ అధికారి కె.విజయ కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆదర్శ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సాయిల్ టెస్టింగ్ లేబరేటరీ ఏవోలు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. భూసార పరీక్ష ఆవశ్యకత, వాటి ప్రాధాన్యత, మట్టి నమూనాలను సేకరించే విధానం, మట్టి నమూనాలను తీసే పద్ధతిని చూపించి అందుకు ముందుగా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ, భూమికి సూక్ష్మ పోషకాల ఆవశ్యకత, పోషకాల లోపాలు, విశ్లేషణ పద్ధతులు, మట్టి నమూనా పరీక్షల వల్ల కలిగే లాభాలు, భూసార పరీక్ష పత్రం వంటి అంశాలపై విద్యార్థినీ, విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. అనంతరం మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని వివరించి, చూపించి ఆపై విద్యార్థినీ, విద్యార్థులతో ప్రయోగం చేయించారు. ఈ పరీక్షల అనుభవం ఫలితంగా రైతులకు ఎరువుల సిఫార్సులు చేయడంలో విద్యార్థులు సహాయ పడాలని సూచించారు. సాగు భూమి ఆరోగ్యంపై విద్యార్థులకు కూడా ప్రాథమిక అవగాహన అవసరమని, అందుకే ఈ శిక్షణను ఇస్తున్నామని శంఖవరం మండల వ్యవసాయ శాఖ అధికారి పడాల గాంధీ తరగతి గదిలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వీర్రాజు, ఉపాధ్యాయులు, ఆత్మ బి.టి.ఎం. ఎన్.బాబురావు, ఏ.ఈ.ఓ. శ్రీనివాస్, వ్యవసాయ సహాయకుడు క్రాంతి పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు కోసం పోరాడదాం



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు కోసం అందరూ కలసి ఉద్యమించాలని, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దాపురం పట్టణంలోని యాసలపు సూర్యారావు భవనంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం తాడిశెట్టి గంగ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా చింతల సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖలో సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు వాగ్దానం చేసిం దని, కాని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ఏడాదిన్నర పూర్తయినా, దాని గురించి మాట్లాడటం లేదని ఆయన అన్నారు. అనేకమార్లు అధికారులకు,మంత్రులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించడం జరిగిందని, తక్షణం సంక్షేమ బోర్డు అమలు చేయాలని ఆయన కోరారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు 2025 డిశంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖ నగరంలో జరుగుతున్నాయని, మహాసభల సందర్భంగా 4వ తేదిన జరిగే కార్మిక ప్రదర్శనకు కార్మిక వర్గం అందరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్ల విష్ణు, జోకా సూర్యనారాయణ, దివిలి శ్యామ్, భూసారి శ్రీను, షేక్ ఇబ్రహీం, కాకి దుర్గ, ఉప్పల ఉమమహేశ్వరరావు, షేక్ భాష, కట్టా నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, నాటు సారాకు దూరంగా ఉండాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గంజాయి, నాటు సారా వంటి మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని రంపచోడవరం సిఐ ఎన్ సన్యాసి నాయుడు సూచించారు. రంపచోడవరం మండలం దిరిసినపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో గంజాయి, సారా వంటి మత్తు పదార్థాలతో యువత వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉండాలన్నారు. గంజాయి, సారా అక్రమంగా రవాణా చేసినా, అమ్మినా గ్రామస్తులు సమాచారం అందిస్తే బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాహనాలు నడిపే వ్యక్తులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, వాహనాల రికార్డులు వెంట ఉంచుకోవాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు రక్షణ విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎస్సై వెంకట్రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించొద్దు

**– జిల్లా విద్యాశాఖాధికారి సలీమ్**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విధంగా పాఠశాల యాజమాన్యాలు వ్యవహరించొద్దని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాష అన్నారు.మండల పర్యటనలో భాగముగా మండల విద్యాశాఖా కార్యాలయంలో ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్‌లతో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులను ఫీజులు వసూలు నిమిత్తం ఇబ్బంది పెట్టడం,పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థుల హాల్ టిక్కెట్ నిలిపివేయడం వంటి చర్యలు చేయకూడదని హెచ్చరించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎమ్.హరి ప్రసాద్,కె.లీలావతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన బిజెపి నేత గట్టి సత్యనారాయణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను బిజెపి రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ సందర్శించారు. మంగళవారం కళాశాలకు విచ్చేసిన ఆయనకు ప్రిన్సిపాల్ కే.సుజాత సహా ఇతర అధ్యాపక బృందం ఘనంగా స్వాగతం పలికి శ్రీకృష్ణుని ప్రతిమను బహుకరించారు. సివిల్, ఫార్మసీ విభాగాల విద్యార్థులకు అవసరమైన బోధనా పరికరాలు, యుపిఎస్ ల కొరత ఉన్న విషయం ఇప్పటికే కళాశాల అధ్యాపకులు సత్యనారాయణ దృష్టి తీసుకురావడంతో ఆయన వాటిని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. సుమారు రు.35 వేల రూపాయిల విలువైన పరికరాలను కొనుగోలు చేస్తే ఆ సొమ్మును అందిస్తానని వెల్లడించారు. తన సతీమణి పుప్పాల రాంజీ కళాశాల పూర్వ విద్యార్థిని కావడంతో ఆమె చేతుల మీదుగా ఈ సహకారాన్ని అందిస్తున్నట్టు పేర్కొన్నారు.. సత్యనారాయణ సీనియర్ స్ట్రక్చరల్ ఇంజనీర్ కావడంతో కళాశాల భవనం స్లాబ్ లీక్ అవుతున్నట్టు అధ్యాపకులు వివరించారు. కళాశాల భవనాన్ని పూర్తిగా పరిశీలించిన ఆయన స్లాబ్‌ను గ్రౌటింగ్ చేసి అపాక్సీ, రెయిన్ గార్డ్ ద్వారా మరమ్మత్తులు చేయవచ్చని సూచించారు. అవసరం అయితే ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లేలా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.. 2016లో ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో సుమారు రూ.48 లక్షలతో మరమ్మత్తులు చేయించామని, తనతో పాటు మరికొందరు మిత్రులు కలసి ఆ మరమ్మత్తులకు సుమారు 4 లక్షల రూపాయలు సమకూర్చినట్టు గుర్తు చేశారు. అనంతరం ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) ఏర్పాటై శత వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో హిందుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా బిజెపి శ్రేణులు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ కళాశాల అధ్యాపకులకు వివరించారు. శతవసంతాల సంచిక, జ్ఞాపిక ను వారికి అందచేశారు.. హిందుత్వం అంటే భారతీయత, దేశ సంస్కృతి, ప్రాంత యొక్క భౌగోళిక గుర్తింపు అని పేర్కొన్నారు.. హిందుత్వం అంటే ఒక మతం అనే ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు.. ప్రకృతిని ప్రేమిస్తూ పూజించడమే హిందుత్వం అని స్పష్టం చేశారు..

ఇప్పటికే కాకినాడ నగరంలోని ప్రముఖులు డాక్టర్ డి.శేషగిరిరావు, న్యాయవా దులు మర్ల నరసింహారావు, జి.వి.కృష్ణప్రకాష్, కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ సహా మరికొందరని కలిసినట్టువెల్లడించారు.డిసెంబర్ నెలలో నిర్వహించ నున్న ఆర్ఎస్ఎస్ శత వసంతాల ప్రాంతీయ సమ్మేళనాలలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని సత్యనారాయణ ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ సివిల్ ఇంజనీర్ విభాగాధిపతి బి.రమేష్ బాబు, సాధారణ విభాగాధిపతి పి.బాలనాగవేణి, ఫార్మసీ విభాగాధిపతి ఉషశ్రీ,సివిల్, ఫార్మసీ అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, పి.శుభారాణి పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : తిరుమల శ్రీవారినిరాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, కోటనందూరు మండలం యూత్ కమిటీల పరిశీలకులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ బోర్డు సభ్యులుగా తిరుమలలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని ముఖ్యంగా వైకుంఠం నుండి భక్తులకు దర్శనం కల్పించడం, నాణ్యమైన నిత్యవసర వస్తువులతో అన్నదానం, ప్రసాదం తయారీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆ



కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నానని అన్నారు.

# శంఖవరం డిప్యూటీ ఎంపీడీవోగా చినవెంకాయమ్మ నియామకం



**శంఖవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తు ఉప అభివృద్ధి అధికారిణి (డిప్యూటీ ఎంపీడీవో)గా ఎస్.చినవెంకాయమ్మ సోమవారం విధుల్లో చేరారు. శంఖవరం మండల పూర్వ ఇంఛార్జి ఈవోపీఆర్డి, అన్నవరం సీనియర్ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, శంఖవరం సీనియర్ కార్యదర్శి కూసిరెడ్డి అప్పులరాజు సంయుక్త ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో వెంకాయమ్మకు మంగళవారం మండలంలోని మిగతా సచివాలయాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా ఆహ్వానించి పుష్ప గుచ్చాలను బహూకరించి, శసాలువాను కప్పి ఘనంగా సన్మానించారు.

సిబ్బంది అందరూ పరస్పరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ 15 ఏళ్ళ క్రితం పంచాయతీ రాజ్ శాఖ విధుల్లో తొలి సారి బాధ్యతలను స్వీకరించిన తాను తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం వాకలకొండ సచివాలయం గ్రేడ్ 1 కార్యదర్శిగా విధులను నిర్వర్తిస్తూ డిప్యూటీ ఎంపీడీవోగా ఉద్యోగ ఉన్నతిని పొంది ఆపై ఈ శంఖవరం మండలానికి బదిలీపై వచ్చి విధుల్లో చేరాను అన్నారు.

మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల శాఖల అభివృద్ధికి బాధ్యత వహించే తాను సచివాలయాల కార్యదర్శులు, మిగతా సిబ్బందినీ సమన్వయం చేస్తూ మండలం సంపూర్ణ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. దీనికి తోటి ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలూ పూర్తిగా సహకరించాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు కార్యాలయం పరిపాలనా అధికారిణి పుష్యమీకీర్తి, గొంధి కొత్తపల్లి సచివాలయం కార్యదర్శి మేడిబోయిన వీరబాబు, మరి కొందరు సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ సమాజం సంఘటితం కావాలి.. సమాజమంతా బాగుండాలి అనేదే హిందూ మతం

### – ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ ఎన్ అనంతలక్ష్మి





పెరవలి,మేజర్‌న్యూస్ : హిందూ సమాజం సంఘటితం కావాలని సమాజమంతా బాగుండాలి అని కోరుకునేదే హిందూ మతం అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ ఎన్ అనంతలక్ష్మి వి లం వ్ ు ని చ్చా ు ం ం. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామంలోని కొత్తపల్లి ఆర్యవైశ్య కళ్యాణమండపం సమావేశం మందిరంలో డిసెంబర్ 2వ తేదీ మంగళవారం నిర్వహించిన హిం దూ సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధాన ఉపన్యాసం చేశారు. ప్రతి మనిషి విశ్వ మానవుడిగా జీవించాలన్నారు. ధర్మాన్ని సత్యాన్ని ఆచరించాలని ప్రబోధించేది హిందూ మతం హిందుత్వం మాత్రమే అన్నారు. పరాక్రమవంతులైన హిందువులు మధ్యలో ధైర్యం కోల్పోవడం బాధాకరమన్నారు. మన లోపాన్ని మనమే గుర్తించి అసంఘటితమైన హిందూ సమాజాన్ని సంఘటితం చేయవలసిన అవసరం ప్రతి హిందువు పైన ఉందన్నారు. పరోపకారార్థం మిథమ్ శరీరం అంటూ పరులకు ఉపకారం చేయడానికి భగవంతుడు మనకీశరీరం ఇచ్చారని హిందూ ధర్మం చాటి చెప్తుంది అన్నారు. మమ్మీ డాడీ సంస్కృతి పోయి అమ్మా నాన్న సంస్కృతి రావాలన్నారు. ప్రతి కుటుంబంలోనూ జీవన విలువలు పెరగాలన్నారు. శాంతి సామరస్యత ప్రేమ కరుణాలను చాటిచెప్పే హిందుత్వం ద్వారానే ప్రపంచశాంతి సాధ్యమవుతు ందన్నారు. కాబట్టి ప్రపంచ శాంతి కోసం హిందూ సమాజమంతా సంఘటితం కావాలని ఆమె అన్నారు. ఒకప్పుడు విశ్వ మానవులుగా ఉన్న మనం నేడు జంతు మానవులుగా దిగజారిపోతున్నామని తిరిగి విశ్వమానవులుగా ఎదిగి హైందవ సంస్కృతి, సాంప్రదాయాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ పెరవలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు భారీ సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీకి చెందిన ఎకోక్లబ్ ఆధ్వర్యంలో అనూరు గ్రామం హైస్కూల్ విద్యార్థుల కు ఒకరోజు పర్యావరణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం కాలుష్య నివారణ దినోత్సవం డిసెంబర్ 02 న భోపాల్ గ్యాస్ ప్రమాదంలో ప్రాణాలుకోల్పోయినవారిని స్మరించుకో వడానికి మరియు కాలుష్య నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచడానికి నిర్వహిస్తారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భవిష్యత్ పర్యావరణ రక్షకులకుకాలుష్యాల రకాలు, వాటి ప్రభావాలు, ఆరోగ్యంపై కలిగే హాని మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన అవసరం గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించి, పర్యావరణ హిత కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావడానికి ప్రేరణనిచ్చింది. ఈకార్యక్రమంలో డిప్యూటీ ప్రోఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా.ఎస్. రమశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ డా.ఏ. రమేష్, రిజిస్ట్రార్ డా.జి.సురేష్,డీన్ క్యాంపస్ లైఫ్ ప్రొఫెసర్ వి.సత్య నారాయణ, డీన్ విద్యార్థి వ్యవహారాలు డా.డీ.కిషోర్ తదితరులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థి అభివృద్ధి కోసం మరింత దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరికలు

– ఎమ్మెల్యే సమక్షంలో చెరుకుంపాలెం పంచాయతీ నుండి 100 కుటుంబాలు చేరిక

**– సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే**





**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :**రాజవొమ్మంగి మండలం నుండివైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి ఆధ్వర్యంలో తెదేపాతీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని చెరుకుంపాలెంలో పార్టీ నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, ఏపీఐఐసీ డైరెక్టర్, మండలపార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో మంగళవారం చెరుకుంపాలెంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శిరీష భాస్కర్ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సంస్కరణలు చాలా ఉపయోగ కరంగా ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమాల్లో కూటమి సర్కార్ పరుగులు పెట్టిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న విధానానికి ఆకర్షితులై పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఇప్పటికే పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. రాజవొమ్మంగి మండలం నుండి తెదేపా తీర్థం పుచ్చుకున్న వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చెరుకుంపాలెం పంచాయతీలో వైఎస్సార్ సీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నచ్చి సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీకండువాలు కప్పుకున్నారు. తెదేపా తీర్థం స్వీకరించిన వారిలో సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు మడకం కమలాదేవి, కొప్పిశెట్టి వీరబాబు, యల్లపు వెంకన్న, చింతలపూడి సత్యవతి, బర్నికల శ్రీను, పూసం సత్తిబాబు, పొడుగు లక్ష్మీ, కొడవలి రాజు, పొత్తూరి గణపతి, మిరియాల మల్లేశ్వరరావు, మిరియాల సత్తిబాబు, కుంజం బాలరాజు, కుంజం నాగేష్, బర్నికల అప్పన్న తదితర 100 కుటుంబాలు పార్టీలో జాయిన్ అవగా ఆమె ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్,%ూవీజ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సీనియర్ నాయకులు గణజాల తాతారావ్, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, ఎంపిటిసి నల్లా సత్తిబాబు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, పార్టీ నాయకులు జెట్టి మధు, సూరిశెట్టి సురేష్, తమదాల సత్యనారాయణ, %ూవీజ% డైరెక్టర్ గట్టి మాణిక్యం, తెలుగు యువత నాయకులు బారంగి అనుదీప్, కంటపురెడ్డి వీరబాబు, చలుమర్తి బన్ను, చెక్కా లోవరాజు, విసంశెట్టి సత్తిబాబు, వానపల్లి చిట్టిబాబు, తేజ, రెడ్డి రమణ, గొర్లె సీతాంబరం, ముర్ల వీరబాబు, ఎలిసెట్టి భద్రం, కోటంశెట్టి సత్తిబాబు, ముప్పన మోహన్, పల్లాల బాలురెడ్డి, పీరు వీరభద్రరావు, చలుమర్తి దుర్గాప్రసాద్, పడాల కాటమస్వామి, షేక్ బాజీ, వరదా సత్తిబాబు, కుంజం అబ్బాయిదొర, నందా రాంబాబు , బొడ్డు దుర్గాప్రసాద్, బొడ్డు వెంకన్న, మీనవల్లి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు అందుకున్న స్వర్ణ పతక విజేత ఝాన్సీ లక్ష్మి



**పెరవలి, మేజర్‌న్యూస్ :** గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు అందుకొని స్వయంగా ఆయన చేతులమీదుగా స్వర్ణపతకం, ప్రశంసా పత్రం అందుకోవటం తన జీవితంలోనే అత్యంత మధురమైన క్షణం అని ముక్కామల గ్రామానికి చెందిన భగవద్గీత పారాయణ స్వర్ణ పతక విజేత నిడదవోలు ఝాన్సీ లక్ష్మి అన్నారు. డిసెంబర్ 2 వ తేదీ మంగళవారం భగవద్గీత పారాయణంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన నిడదవోలు ఝాన్సీ లక్ష్మి మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ గణపతి సచ్చిదానంద స్వామీజీ కోరిక మేరకు భగవద్గీతను ప్రాచుర్యంలోకి తీసుకురావాలని ఇంటింటికి పారాయణం చేయించే విధంగా ప్రాచుర్యం కలిగించాలని అందుకు కృషి చేస్తున్నాను అన్నారు. భగవద్గీత పారాయణం అంటే చావులకు అనే అపోహలో ఉన్నారని ఆ దురభిప్రాయాన్ని తొలగించి శుభకార్యాలలో కూడా భగవద్గీత పారాయణం చేసే విధంగా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని సచ్చిదానంద స్వామీజీ అభిరుచి మేరకు మీనవల్లూరు గ్రామానికి చెందిన ముల్లంగి నాగపుష్పలత శిష్యరికంలో తానీ ఘనతను సాధించానని ఆమె అన్నారు. తాను ప్రతివారం భగవద్గీత పారాయణంపై పిల్లలకు ఆన్లైన్లో బోధిస్తున్నానని ఆమె అన్నారు. ఈ విజయంలో తన వెన్నంటి ఉండి నడిపించిన తన కుటుంబ సభ్యులకు ముక్కామల గ్రామస్తులకు తాను ఎప్పుడు రుణపడి ఉంటానని ఆమె అన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో కాలుష్య నియంత్రణ దినోత్సవం జరిగింది. 1984లో భోపాల్ విషాదం లో మరణించిన వేలాది మంది వ్యక్తుల జ్ఞాపకంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మొక్కలు నాటారు. డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత ప్రతి ఒక్కరూ పైన ఉందని, లక్షల టన్నుల ప్లాస్టిక్ వాడుతున్నారని, కుప్పలుతెప్పలుగా పడి ఉన్న ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు ఉన్నాయని అన్నారు.

భూమిలో కరగడానికి వందల ఏళ్ళు పట్టే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కవర్లు వాడకం తగ్గించి గుడ్డ లేదా జనపనార సంచులు వాడాలని అన్నారు. పొల్యూషన్ బారినపడి ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో మనం చూస్తున్నామని,ప్రకృతి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని లేకుంటే అనర్థాలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందం ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , డి అశ్విని, మేనేజ్మెంట్ స్టడీస్ డీన్ ఎస్ కృష్ణ బాబు మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంభాష మండల విద్యాశాఖ కార్యాలయంను,అలాగే కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల విద్యాశాఖ కార్యాలయంలోని సిబ్బంది హాజరును అరా తీశారు. ఉదయం 9 గంటలకే సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న జిఎఫ్ఎన్ ఎల్ సర్వే ప్రగతిని సిబ్బందితో సమీక్షించారు. విద్యార్థుల హాజరును తనిఖీ చేసి పాఠశాలలకు సక్రమంగా రాని విద్యార్థుల విషయంలో తీసుకున్న చర్యలు పై ప్రశ్నించుట జరిగినది.పాఠశాల యందు విద్యార్థుల క్రమశిక్షణ బాధ్యతలను నూతనంగా చేరిన వ్యాయమోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు,పదో తరగతి విద్యార్థులకు వంద రోజులు ప్రణాళికను పక్కాగా అమలు చేయలని ప్రధానోపాధ్యాయుని ఉష రాణికి సూచించారు. డిసెంబర్ అయిదవ తేదీన జరగనున్న మెగా పేరెంట్ మీటింగ్ సన్నద్ధతను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు.

## ప్లాస్టిక్ వద్దు.. బట్ట సంచులే ముద్దు

**– పర్యావరణాన్ని ప్రేమిద్దాం.. సంతోషంగా జీవిద్దాం**
**– రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ పి.వి.కృష్ణారావు**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యం భయంకరమైన స్థాయిలోకి చేరుకుంది. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణంపై కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రైతు బజార్లో వినియోగదారులకు ప్లాస్టిక్ సంచి వద్దు గుడ్డసంచే ముద్దు అంటూ వీటి వాడకాన్ని తగ్గించేందుకు అవగాహన నిర్వహించినట్లు కృష్ణారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజార్లో వినియోగదారులు కంపల్సరీ ప్లాస్టిక్ సంచులతో వస్తే ఎటువంటి పరిస్థితుల్లో కూరగాయలు అమ్మేది లేదని దాని బదులు గుడ్డ సంచులను వాడుకుంటే పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతి ఒక్కరూ ఇటువంటి అవగాహన కలిగి ఉంటే ప్లాస్టిక్కు పూర్తిస్థాయిలో నిర్మూలించగలమని అని ప్రజలందరూ ఈ విషయాన్ని అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్నను దర్శించుకున్న ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త అనంతలక్ష్మి



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త అనంతలక్ష్మి డిసెంబర్ రెండవ తేదీ మంగళవారం అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకు న్నారు. స్వామివారి ఆలయ పురోహితులు సిబ్బంది, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆమెని సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, పిండి మారియ్య, రంగనీడి శ్రీనివాస్, కలగా వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో... నిరుద్యోగులకు గాలం

- ట్రాంజ్ ఇండియా కార్పొరేట్ నెట్వర్క్‌కు చెందిన ఎనిమిది మంది అరెస్ట్
- కాకినాడ ఎస్డి పిఓ మనీష్ దేవరాజ్ పాటిల్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు గాలం వేసి వారినుండి భారీగా నగదు వసూలు చేసి మోసం చేసిన కేసులో ట్రాంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నెట్వర్క్ కు చెందిన 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు కాకినాడ ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. రాయుడు పాలెనికి చెందిన నాళం గంగాభవాని అను ఆమె గత నెల 24వ తేదీన పిఠాపురం కోటగుమ్మం సెంటర్లో ఉద్యోగ అవకాశాలు- నెలకు రూ.15,000 నుండి రూ. 35,000 జీతం" అన ఉన్న పాంప్లెట్ చూసి, అందులోని నంబర్లకు కాల్ చేయగా, ప్రాసెసింగ్ ఫీజులు, ల్యాప్టాప్ పేరుతో రూ. 24,000/- రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించుకుని మోసం చేసినట్లు ఫిర్యాధు చేశారని, కోటపల్లి సాయి అనే వ్యక్తి తాను మరియు తన స్నేహితులు 3 గురు కలిపి ఒక్కొక్కరు రూ. 13 వేల రూపాయలు ఇలాగే మోసపోయినట్లు ఫిర్యాదు చేయడంతో... క్రైమ్ నెంబర్ 218/ 2025& 219/2025 యు/సె 318 (4) బిఎన్ఎస్ సెక్షన్ 66(0), 11 యాక్ట్ 2008 కింద రెండు కేసులు నమోదు చేయబడిందని, సదరు కేసుల్లో కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాలతో, ఎస్డిపిఓ పాటిల్ దేవరాజ్ మనీష్ పర్యవేక్షణలో, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, ఎస్సై లు వి. మణికుమార్ మరియు ఎస్ కె జానీ బాషా తో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు నిర్వహించారన్నారు. దర్యాప్తులో భాగంగా... ట్రాంజ్ ఇండియా కార్పొరేట్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట రాజమండ్రిలో కార్యాలయం ఏర్పాటు చేసి, డేటా ఎంట్రీ/టెలికాలింగ్ ఉద్యోగాల పేరుతో పాంప్లెట్లు ముద్రించి పిఠాపురం సహా పరిసర ప్రాంతాల్లో అతికించి, నిరుద్యోగుల నుంచి రూ.13,000/- చొప్పున వసూలు చేసినట్లు వెలుగులోకి వచ్చిందని, ఎవరినైన కొత్త వ్యక్తులును సదరు కంపెనీకి జాయిన్ చేసిన ఎడల వారికి సదరు ట్రాన్జిండియా కార్పొరేట్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ. 900/-రూపాయిలు జాయిన్ చేయించిన వారికి ఇస్తారని నమ్మించి జాయిన్ అయిన కొత్త వ్యక్తులతో బ్యాంకు అకౌంట్లను ఓపెన్ చేసి ఫోన్ కాల్స్ ద్వార ఇతర వ్యక్తులను మోసం చేసి అకౌంట్లో డబ్బులు వేయించుకున్న మొత్తం నగదు ను వారితో డ్రా చేయించి సదరు సొమ్మును మేనేజర్ అయిన మంజునాథ్ తీసుకుని కంపెనీకి డిపాజిట్ చేస్తున్నట్లు, మొత్తంగా గత సంవత్సరం నుండి సుమారు రూ.75 లక్షలు నిరోద్యోగ యువతీ యువకుల వద్ద నుండి వసూలు చేసినట్లు నిర్ధారితమైందని తెలిపారు. ప్రత్యేక బృందాల ద్వారా రాజమండ్రిలో 8 మంది నిందితులు సత్యసాయి జిల్లా గుండువెల్ల గ్రామానికి చెందిన మేకల మంజునాథ్, కర్ణాటక రాష్ట్రం తమకూరు జిల్లా మల్ల నాయకనపల్లికి చెందిన సిద్దేశ్ శ్రీధర్, సిద్దేశ్ సుదీ, నంద్యాల జిల్లా హనుమంతు కుండకు చెందిన యశ్వంత్ కుమార్, అనంతపురం జిల్లా మార్తాడు గ్రామానికి చెందిన వడ్డి జయ రాముడు, పార్వతీపురం జిల్లాకు చెందిన, దేశం సౌజన్య, అనంతపురం జిల్లా మద్దన్న కుంటకు చెందిన నాగప్ప కావ్య, ఉప్పలగుప్తం మండలం యానాంకి చెందిన రేపు మహాలక్ష్మిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ల్యాప్టాప్, అకౌంట్ బుక్స్, ఎటిఎం కార్డులు, మొబైల్స్ మరియు వివిధ నెట్ వర్క్ లకు చెందిన సిమ్ కార్డ్స్, రూ. 53,000 నగదు, 20 గ్రాములు బంగారం, టీ షర్ట్స్ మరియు ట్రాన్స్ ఇండియా కంపెనీ ప్రమోషన్ ఐటమ్స్ ను స్వాధీనం చేసుకోవడమైనదని, నిందితులను రిమాండ్ నిమిత్తం పిఠాపురం జి ఎఫ్ సిఎం కోర్టు నందు హాజరు పరుస్తున్నామని, కంపెనీకి చెందిన బాధ్యులు ఎవరైతే ఉన్నారో వారిని కుడా తొందరలోనే అదుపులోనికి తీసుకుంటామని తెలిపారు. నిరుద్యోగ యువత ఇలాంటి ఆకర్షణీయ ఉద్యోగ ప్రకటనను నమ్మి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం పోలీస్ సర్కిల్ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థినికి ఎంఈవో అభినందన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం పవర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నిమ్మన తేజశ్రీ ఇటీవల జరిగిన కౌశల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయికి జిల్లా నుండి ఎంపిక అయినట్టు ప్రధానోపాధ్యాయుల ఎంవివివి గోపాల్రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలను మంగళవారం సందర్శించిన ఎంఈఓ శివరామకృష్ణయ్య విద్యార్థినిని అభినందిస్తూ మండలం తరపున జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే 12 మంది విద్యార్థుల్లో తేజశ్రీ ఉండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎంఈవో అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రత కోసం అవగాహనా కార్యక్రమం



**గండేపల్లి,మేజర్‌న్యూస్:**సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ మంగళవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సూరంపాలెంలో విస్తృత స్థాయి పరిశుభ్రత మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలతో విద్యార్థులు ప్రత్యక్షంగా చర్చిస్తూ, పరిశుభ్రమైన జీవన విధానం సమాజ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుతుందో వివరించారు. ముఖ్యంగా టైఫాయిడ్ మరియు డెంగ్యూ వంటి వ్యాధులు అపరిశుభ్రమైన నీరు, దోమల పెంపకం, చెత్త పేరుకుపోవడం ద్వారా ఎలా వ్యాపిస్తాయో గ్రామస్తులకు వివరించారు. నిలువ నీరు ప్రమాదాలు, పాత్రలు తెరిచి ఉంచడం, తాటాకీలు, డబ్బాల్లో నీరు నిల్వ ఉండడం వంటి కారణాలు దోమల పెంపకు దారితీస్తాయని అవగాహన కల్పించారు. చెత్తను సరైన విధంగా పారవేయడం, కాలువల శుభ్రత, చేతులు కడుక్కోవడం, సురక్షిత తాగునీరు మరియు ఆహార పరిశుభ్రత గురించి ప్రజలకు సూచనలు చేశారు. అవగాహన కార్యక్రమం అనంతరం వాలంటీర్లు ప్రత్యక్షంగా సేవలో పాల్గొన్నారు. గ్రామ వీధులు, ఇంటి పరిసరాలు, పాఠశాల దగ్గర ఉన్న ప్రాంతాలను శుభ్రం చేశారు. పేరుకుపోయిన చెత్తను తొలగించారు, పెరిగిన కలుపు మొక్కలను కత్తిరించారు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి శుభ్రపరిచారు. గ్రామ ప్రజలను "శుభ్రమైన ఇల్లు -శుభ్రమైన గ్రామం" అనే దృక్పథంతో కలసి పనిచేయాలని వాలంటీర్లు ప్రేరేపించారు.గ్రామస్తులు విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ వారితో కలిసి పనిచేయ డాని కి ముందుకొచ్చారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడంలో ముఖ్యపాత్ర పోషించింది. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో ఛాన్సలర్ శ్రీనివాస్ రెడ్డి విద్యారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "మానవత్వానికి సేవే దేవునికి సేవ. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి." అని పిలుపునిచ్చారు. సమాజానికి ఉపయుక్తమైన కార్యకలాపాల్లో చురుకగా పాల్గొని, సామాజిక విలువలను ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు సూచించారు. డీన్ డాక్టర్ డి కృష్ణమూర్తి కార్యక్రమాన్ని అభినందిస్తూ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకోవడం, గ్రామీణ జీవన విధానాన్ని గుర్తించడం మరియు వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి తమ జ్ఞానాన్ని వినియోగించాలన్నదే ఎన్ఎస్ఎస్ లక్ష్యం అని వివరించారు. విద్యార్థులు గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని ఆయన ప్రోత్సహించారు. గ్రామ పెద్దలు రాజా ,బాబురావు, అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం సత్యనారాయణ శిబిరానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆదిత్య యూనివర్సిటీ సూరంపాలెంను శిబిర స్థలంగా ఎంచుకోవడం పట్ల వారు అభినందనలు తెలియజేశారు.

# ఏజెన్సీలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ అడ్డతీగల మండలంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అకస్మికంగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఉదయం మండలంలోని రేగులపాడు సోమన్నపాలెం గ్రామాలలో ఆయన పర్యటించారు. గత కొంత కాలం క్రితం నిర్మాణం పూర్తి చేసుకొని నేటికీ నిరూపయోగంగా ఉన్న బహుళ ప్రయోజనాల భవనాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాల దృశ్య పాలన సౌలభ్యం కోసం వెంటనే ఈ భవనాలను వినియోగంలో తేవాలని మండల అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ప్రభుత్వం రంపచోడవరం కేంద్రంగా పోలవరం నూతన జిల్లాను ప్రకటించడంతో రాబోయే పరిపాలన సౌలభ్యం కోసం ఈ బహుళ ప్రయోజనాల భవనాలు అందుబాటులో ఉండాలని అందుకోసం వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్థానిక పంచాయతీ సర్పంచ్ మరియు సిబ్బందికి ఈ బహుళ ప్రయోజనాల భవనాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని అన్ని మౌలిక వసతులు కల్పించాలని వెంటనే పంచాయతీ నిధులతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అలాగే పోలవరం నిర్వాసితులకు అడ్డతీగల మండలంలో ఇవ్వనున్న ఆరండార్ భూముల వివరాలను స్థానిక తహసిల్దార్‌తో చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన పోలవరం జిల్లా ఏర్పాటు వేగవంతమైన నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ పర్యటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా ఏర్పడే నాటికి ప్రజలకు పరిపాలన విధానంలో అన్ని వసతులు సమకూర్చే విధంగా అధికారుల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

## పేద ప్రజలను తక్షణం ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పేద ప్రజలను తక్షణంగా ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్యసహాయాన్ని అందజేస్తున్నట్లు రూరల్ శాసనసభ్యులు తెలిపారు. ఈరోజు గోరంట్ల కార్యాలయంలో అత్యవసర వైద్య చికిత్స అవసరమైన మొత్తం 5 మంది లబ్ధిదారులకు రూ. 9,33,066/-విలువైన ముఖ్యమంత్రిసహాయనిధిచెక్కులను అందజేశారు. కొంతమూరు గ్రామానికి చెందిన లిసయ్యద్ బషీరమ్మ (బేబీ)కు రూ. 2,00,000/-మాధవరాయుడు పాలెం గ్రామానికి చెందిన లావేటి ఐలకు రూ. 2,00,000/-, కాతేరు గ్రామానికి చెందిన కూచిపూడి శారదకు రూ. 3,21,700/-, హుకుంపేట గ్రామానికి చెందిన బండి శ్రీలక్ష్మికు రూ. 1,86,200/-,పొట్టిలంక గ్రామానికి చెందిన పట్టపగలు విజయకుమార్కు రూ. 25,166/-. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ఎల్.ఓ.సి రూపంలో తక్షణ సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగేవైద్య ఖర్చులు ముందుగానే భరించి చికిత్స పొందిన వారికి రీయింబర్స్‌మెంట్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధి అందజేస్తున్నట్లు తెలిపారు. పేదల ఆరోగ్య రక్షణ కోసం కోట్లాదిరూపాయలను అభివృద్ధిచర్యలలో భాగంగా కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, నున్న కృష్ణ, షేక్ ఖాసిం, కలిదిండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థినికి ఎంఈవో అభినందన



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట మండలం పవర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నిమ్మన తేజశ్రీ ఇటీవల జరిగిన కౌశల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయికి జిల్లా నుండి ఎంపిక అయినట్టు ప్రధానోపా ధ్యాయుల ఎంవివివి గోపాల్రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ను మంగళవారం సందర్శించిన ఎంఈఓ శివరామకృష్ణయ్య విద్యార్థి నిని అభినందిస్తూ మండలం తరపున జిల్లా స్థాయిలో విజయం సాధి ంచి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే 12 మంది విద్యార్థుల్లో తేజశ్రీ ఉండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎంఈవో అభినందించారు.